# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 28 ఏప్రిల్, 2025 | పేజీలు : 06





వివరాలు మెయిన్‌లో

**ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి**






# ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో సిపిఐ పాత్ర కీలకం

**సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సన్మానసభలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం బీబీనగర్ మండలంలోని జూలూరు పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు పోచంపల్లి మండలంలోని భూదాన్ పోచంపల్లి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం తగదని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోళ్ల జాప్యానికి సంబంధిత జూలూరు పిఎసిఎస్ సిఇఒ అధికారికి షోకాస్ నోటీసు జారీ చేయాలని పౌరసరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మాయిశ్చర్ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రవాణా చేపట్టి మిల్లులకు తరలించాలన్నారు. ఇకనైనా ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులకు నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు వసతి కల్పించాలని, వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులు తమ ధాన్యాన్ని భద్రపరుచుకునేందుకు టార్పాలిన్లు అందుబాటులోఉంచుకోవాలన్నారు. రైతులు ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాటి నుండి తేమశాతం వచ్చేవరకు ప్రతిరో జు తేమశాతం పరిశీలిస్తూ రిజిస్టర్లో నమోదు చే యాలని సూచించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లై అధికారులు ఏఎస్ఓ రోజా రాణి, ధాన్యం కొనుగో లు కేంద్రాల నిర్వహణ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# అన్నదాత అరిగోస

వివరాలు మెయిన్‌లో



## పార్టీకి మూల స్తంభాలు కార్యకర్తలే

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలు అని టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో సభ్యత్వం, ఐడీ కార్డులను అందచేసి ఆయన మాట్లాడారు. మొక్కవోని విశ్వాసంతో నియోజకవర్గంలో దాదాపు 7వేల క్రియాశీక కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో టీడీపీ బలోపేతం అవుతుందన్నారు. పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నసీరొద్దిన్‌బాబా, చిలకల వెంకన్న, మున్నా, వెంకటేశ్వర్లు, పడిగపాటి రాంరెడ్డి, మొక్కెర అంజిబాబు, నూకపంగు కాశయ్య, చవల వెంకటేశ్వర్లు, రావిరాల నాగేందర్, రూపావత్ రమేష్ నాయక్, పొనుగోటి వెంకటేశ్వర్‌రావు, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ముఖ్యమంత్రి సహాయ నిధి చేయూత



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక చేయూత అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఉందాటి మల్లేష్ కుటుంబానికి రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఆదివారం అందజేసినట్లు ఇంద్రియాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి లింగస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి యాదగిరి, ఉపాధ్యక్షులు గుగులోతు మైపాల్, పరమేష్, బొయిని రాజు, భీమగోని రాజారాం, ఎస్కె రసూల్, అంతటి నవీన్, కరేవాల పెద్ద నరసింహ, బొమ్మలి వెంకటేశ, చింతల ఉపేందర్, శనిగారం శరన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నియమిత పదవుల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యతను ఇస్తూ వారికే కార్పోరేషన్ పదవులు కట్టబెడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావడానికి కష్టపడిన బీసీలను గుర్తించి వారికి న్యాయం చేయాలన్నారు. ద్వితీయ శ్రేణి బీసీ నాయకులు ఎప్పుడు కార్యకర్తలుగానే ఉంటున్నారని వారికి పదవుల పంపకం విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.ప్రస్తుతం ఖాళీగా ఉన్న సమాచార హక్కు కమీషనర్‌గా, సభ్యులుగా బీసీలను నియమించాలన్నారు.

## నూతన గౌడ యువజన సంఘం కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/మోటకొండూరు :**మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో నూతన గౌడ యువజన సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బబ్బురి మనోజ్ కుమార్, ఉపాధ్యకులుగా నల్లమాస మనోజ్ కుమార్, ఆలేటి నవీన్, జనరల్ సెక్రటరీగా నల్లమాస ప్రవీణ్, సెక్రటరీ బబ్బురి మధు, ట్రెజరర్ శిగ సుధాకర్, కల్చరల్ కోఆర్డినేటర్ గా శిగ శ్రీనాథ్, కోల భాను, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రంగు జాంగిర్, కోల భువన్, బాలాజీ, సంఘం గౌరవ సభ్యులుగా మల్లం శ్రీనివాస్, శిగ సాయి, శివ దయాకర్, మాటూరి నాగరాజ్, రంగు మహేష్, సంఘం ముఖ్య సలహాదారులుగా యావగాని వెంకటేష్, నల్లమాస శివ, నల్లమాస మహేష్ బబ్బురి సాయినాథ్, కోల భరత్ లను గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రపంచ కార్మికుల ఐక్యత దినోత్సవం అయిన మేడేను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సీపీఎం కార్యాలయంలో మేడే కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించారని ఎంతో మంది కార్మికుల ప్రాణత్యాగాల ఫలితంగా కార్మికుల హక్కులు సాధించబడ్డాయని తెలిపారు. కార్మికుల హక్కులను చట్టాలను రద్దు చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా రూపొందించి చూస్తున్నారని విమర్శించారు. మేడే రోజు సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలో జరిగే భారీ ర్యాలి ప్రదర్శనకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, నూకల జగదీశ్చంద్ర, సత్యనారాయణరావు, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, అయూబ్, రొండి శ్రీనివాస్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి రాజీనామా చేసిన బిజెవైఎం జిల్లా నాయకులు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** బీబీనగర్ పట్టణానికి చెందిన బిజెవైఎం నాయకులు దేవరుప్పల పృధ్వీరాజ్‌తో పాటు పెంచికల సత్యశివసాయిప్రసాద్, గోరుకంటి శివకుమార్, ఆకుల సాయి కుమార్ భారతీయ జనతా పార్టీకి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేసినట్లు వారు తెలిపారు. ఆదివారం బీబీనగర్ మండల కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్‌లో సమావేశంలో రాజీనామా వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము గత 1012 సంవత్సరాలుగా బిజెపి పార్టీ సిద్ధాంతాలకు అణుగుణంగా బిజెపి పార్టీ, బిజెవైఎం ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడినట్టు చెప్పారు. మారిన పరిస్థితుల వల్ల మేము నేటి నుంచి బిజెపి పార్టి కోసం పని చేయడం మాని, పార్టీలో ఉండటం ఇష్టం లేక పార్టి పదవులకు పార్టి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశామన్నారు. బీజేపీ స్థానికంగా ప్రతి పక్ష పాత్ర పోషించడంలో విఫలం అయ్యిందని, అధికార పార్టీ ప్రకటించిన పథకాల అమలులో సంక్షేమ పథకాల నిర్వహణలో పూర్తి గా విఫలమైనా స్థానిక బీజేపీ నాయకత్వం అధికార పార్టీనీ ప్రశ్నించడంలో విఫలం చెందారన్నారు. పార్టీ అధికార కార్యక్రమాల్లో అట్టడుగు స్థాయి కార్యకర్తలకు సమాచారం అందించిన ఊసే లేదు ఇలాంటి చర్యలతో పార్టికి క్యాడర్ కు మధ్య దూరాన్ని పెంచడం, పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు జెండా ఆవిష్కరణ విషయాన్ని సైతం తెలియజేయకపోవడం చాలా బాదాకర విషయం అన్నారు. సిద్దాంతాలను గాలికి వదిలేసి వ్యక్తిగత భజన, వ్యక్తిగత స్వార్థంతో పార్టిని కొంత మంది వ్యక్తులకు తొత్తుగా మార్చడం నచ్చకనే మా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు దేవరుప్పల పృధ్వీరాజ్‌తో పాటు పెంచికల సత్యశివసాయిప్రసాద్, గోరుకంటి శివకుమార్, ఆకుల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొరిపిరాలలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** గత పది సంవత్సరాలుగా పల్లె పల్లకి వైద్యం కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ 119వ ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని మురిపిరాలలో శ్రీ ఆర్‌కె హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండే ఎండల్లో 220 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేశారు. గ్రామ నాయకులు మాట్లాడుతూ సేవ దృక్పథం కలిగి ఉన్న డాక్టర్ చావా రాజకుమార్ మానవసేవయే మహాదేవ సేవగా వారి ఫౌండేషన్ ద్వారా నిజం చేస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వాటిలో పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమం విజయవంతంగా 10 సంవత్సరాల నుండి నిర్వహిస్తూ ఎంతోమంది పేద ప్రజలకు వారికి ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు చక్కటి పరిష్కారాన్ని అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.






## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/మోటకొండూరు :** 2001/2002 పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకుంటూ ముందుగా పహల్గాం అమరవీరులకు జోహార్ అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు కోరుకుంటూ 23 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని మధుర క్షణాలు మధుర జ్ఞాపకాలు స్మరించుకుంటూ సంపద కన్నా సంస్కారం ముఖ్యం అని పెద్దలపట్ల గౌరవంగా ఉండాలని అందరు తోటి స్నేహితులతోటి ప్రేమ భావనతో స్నేహపూర్వకంగా ఉండాలని ఎల్లప్పుడు కలిసిమెలిసిగా ఉండాలని సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడాలని ఉపాధ్యాయులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జెడ్పిహెచ్‌ఎస్ మోటకొండూరు ఉన్నత పాఠశాల పూర్వపు హెచ్ఎం యాదిరెడ్డి, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, లక్ష్మయ్య, జనార్దన్ రెడ్డి, శ్రీనివాసచారి, మోహనాచారి బాలగంగాధర్ రెడ్డి, సత్యం, వెంకటేశం, అటెండర్ రాజయ్య, విద్యార్థులు బచ్చ శ్రీశైలం, సంజీవరెడ్డి, గొడ్డబోయిన శ్రీనివాస్, బొట్ల రమేష్, వంగపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 'మన్‌కీ బాత్' ప్రోగ్రాంలో బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** బీబీనగర్ మండలంలోని కొండమడుగు గ్రామంలో కుర్మిల భాను నివాసంలో కుర్మిల భాస్కర్ గౌడ్, జల్లి అభిలాష్, బర్మా గణేష్, బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో మన్‌కీ బాత్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్స్ సదర్ జన్ జాగరన్ అభియాన్ కార్యక్రమం కార్యశాల కన్వీనర్ రాసాల శేఖర్, దొంతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాసుల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, బీబీనగర్ మండల బిజెపి అధ్యక్షుడు ఇంజమురి ప్రభాకర్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు భువనగిరి సదానందంగౌడ్, జిల్లా ఓబీసీ కార్యదర్శి పసూలాది రామచందర్, మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఓబిసి మండల అధ్యక్షుడు నీలం లక్ష్మణ్, మండల యువమోర్చా అధ్యక్షుడు వంశీ గౌడ్ పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూజలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలో వేంచేసిన కనకదుర్గమ్మ తల్లి దేవాలయంలో హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా అరుణ్‌కుమార్ ధేశ్‌ముఖ్ దంపతులు,జిల్లా కోర్టు ఏజీపీ శ్రీనివాసుల రేణుక రవికుమార్ దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బాచిమంచి కొండయ్య రాజ్యలక్ష్మి దంపతులు వారిని సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి శాలువా,ఘజమాలతో సత్కరించారు. భవిషత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అలంకరించాలని, అమ్మవారి ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడు ఉండాలన్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహాచార్యులు,ధూళిపాళ రామకృష్ణ పాల్గొన్నారు.



# భూసమస్యల పరిష్కారానికే భూభారతి

## శాసనసభ్యుడు కుందూరు జయవీర్ రెడ్డి



**ప్రజాపక్షం /నిడమనూరు:** భూ సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారత చట్టాన్ని తీసుకురావడం జరిగిందని నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా ఆదివారం నల్గొండ జిల్లా, నిడమనూరు మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి పోర్టల్ వల్ల అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరగడమే కాకుండా, గ్రామస్తుల మధ్య భూములకు సంబంధించిన గెట్ల పంచాయతీలు, ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. ఎలాంటి నియమ, నిబంధన లేకుండా ధరణి అవినీతి అక్రమాలకు అవకాశం ఇచ్చిందన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రైతులు కోర్టుల చుట్టూ తిరిగి అలసిపోయారని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ధరణిని నిలిపివేసి కొత్త చట్టం తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గడచిన ఏడాదిన్నర కాలంలో మేధావులు, అడ్వకేట్లు, ప్రజాప్రతినిధులు అందరితో సమాలోచనచేసి, చర్చించి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టంలో ఎన్నో సవరణలు చేసి చివరికి చట్టాన్ని తేవడం జరిగిందని, భవిష్యత్తులో అవసరమైతే మళ్లీ సవరణలు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది భూ భారతి చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని, పారదర్శకంగా పనిచేయాలని ,ప్రతి గ్రామానికి వెళ్లి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం అవగాహనలో భాగంగా ఇప్పటివరకు 30 మండలాలలో అవగాహన కార్యక్రమాలను పూర్తి చేసామని చెప్పారు. త్వరలోనే ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారి వస్తారని వారు అవినీతికి పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత తహసిల్దార్ పై ఉందన్నారు. అలాగే నిడమనూరు మండలంలో సర్వేయర్ల కొరత ఉందని ,దీనిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే భూ భారతి చట్టం లోని 8,13,16 విభాగాల ప్రకారం లైసెన్స్ సర్వేయర్లను నియమించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ కృష్ణయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు విరిగినేని అంజయ్య, కాంగ్రెస్ నాయకులు అంకతి వెంకటరమణ, నూకల వెంకట్ రెడ్డి, ఉన్నం చిన్న వీరయ్య, ముంగి శివ మారయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మే 4న మిర్యాలగూడలో అభివృద్ధి, సంక్షేమ సంబరాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, పథకాలపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మే 4న మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ క్యాంపులో అభివృద్ధి సంబురాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానికంగా వారు అభివృద్ధి సంబురాల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సిలిండర్‌పై రూ.500 సబ్సిడి, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, రూ.10లక్షల వరకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ, రూ.20వేల కోట్లతో చేసిందని అన్నారు. ప్రముఖ గాయని మంగ్లీ, ఇతర ఆర్టిస్టుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, మోయిజ్, దేశిడి శేఖర్‌రెడ్డి, జావిద్, జాని, రవినాయక్, అజహర్, పర్వేజ్, ఆలగడప గిరిధర్, ఉబ్బపల్లి కాశయ్య, పాతూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** ఏఐసిసి, పీసీసీ, డిసిసి పిలుపు మేరకు భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి మండలంలోని తుక్కాపురం, గౌస్ నగర్ గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ దేశంలో మనువాద సంస్కృతిని పెంపొందించేందుకు బిజెపి పార్టీ ప్రయత్నిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, మాజీ వైస్ ఎంపిపి మోడేపు శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి కోట మహేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి చందు, తుక్కపురం గ్రామ శాఖ అద్యక్షులు జక్కుల ఉప్పలయ్య యాదవ్, గౌస్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడసంధుల కృష్ణ, పాక వెంకటేష్ పాల్గొన్నారు.




# 10వ వార్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులు



**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సూచన మేరకు రెండు వీధిలలో నెలకొన్న విద్యుత్‌లో వోల్టేజ్ సమస్య వలన ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులకు కొత్తగా స్తంభాన్ని విధించి కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు అమర్చారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో హై టెన్షన్ వైర్లను తొలగిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో ఎ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే దాన్ని పరిష్కరిస్తామని విద్యుత్ అధికారి ఏఈ సాయి కృష్ణ అన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మిగతా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలేశ్వర్ సార్, వార్డ్ అధ్యక్షులు మొహమ్మద్ అమానుతుల్లా, సునీల్, పాలడుగు శేఖర్, లైన్మెన్ బాలరాజ్, సాయి ఇతరులు పాల్గొన్నారు.



# దంచి కొట్టిన అకాల వర్షం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా ఆదివారం ఉదయం ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం గంటసేపు దంచి కొట్టింది. ఒక్కసారిగా వాతావరణం మబ్బుగా అలముకొని ఏకధాటిగా ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఉదయమే చీకటిగా మారినట్టుగా ఒక్కసారిగా మబ్బులతో కమ్మేసింది. దీంతో రైతన్నలు ధాన్యపురాసులను కాపాడుకోలేక తీవ్ర ఇక్కట్లు పడ్డారు. వర్షం ధాటికి కష్టించిన శ్రమ ఫలం ఎక్కడ వరదలు కొట్టుకుపోతుందని బిక్కుబిక్కుగా ధాన్యాన్ని కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడ్డారు. గాలి వానతో ఒక మాదిరి భారీ వర్షం బీభత్సాన్ని సృష్టించింది. పట్టణంలో ప్రధాన రోడ్లన్నీ జలమయమయ్యాయి. కొన్ని ప్రధాన కూడళ్ళ వద్ద వర్షపు నీరు భారీగా చేరుకొని చెరువులను తలపించాయి. కారుమబ్బులతో చీకటి మాదిరిగా మారిపోవడంతో బస్సులు వాహనాలు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించడం గమనార్హం.

# అమావాస్య తిథి అన్నదానం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** అమావాస్య తిథి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఆదివారం మహాలక్ష్మీ క్యాటరింగ్ యజమాని మాశెట్టి నరేష్ తండ్రి నాగయ్య, తాతా దారం రామయ్యల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ గురుస్వాములు, పరశురామ అవార్డు గ్రహీత రంగు ముత్యంరాజు గౌడ్, భూపతి శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు, అమావాస్య తిథులలో సమాజంలోని ప్రతి ఒక్కరు సేవా భావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ జిల్లా కోశాధికారి మాశెట్టి నరేష్, జిల్లా కమిటీ సభ్యులు మొరిశెట్టి సత్యనారాయణ, వెంకటేష్, ధర్మ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం ) :** మండల కేంద్రానికి చెందిన మజ్జిగ రాంబాబు తండ్రి మజ్జిగ పెద్ద నర్సయ్య మృతి చెందగా, మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, జిల్లా నాయకులు కోరే భిక్షపతి, మహిళ మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ, కొండపల్లి అబ్బసాయిలు, బొంబాయి నరసయ్య, కోరే అయ్యాలం, మజ్జిగ నరేష్ కోరి శీను, ఎండి హైమద్, యాస మహేందర్, గడ్డం సతీష్, పంజాల రాజు లోడి ప్రదీప్, మజ్జిగ మల్లయ్య, నాతి బిక్షపతి తదరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ శ్రీరామరక్ష



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామరక్ష అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేశారని అన్నారు.చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, నల్లమోతు సిద్దార్థ, మగ్ధూంపాషా, మట్టపల్లి సైదయ్యయాదవ్ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలంగాణ రాష్ట్ర సమితి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వరంగల్ తెలంగాణ వజ్రోత్సవాల పండుగ బహిరంగ సభకు ఆదివారం పోచంపల్లి మండల వ్యాప్తంగా గెలుపే లక్ష్యంగా ఆపార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పోచంపల్లి నుండి తరలి వెళ్లారు.

**ప్రజాపక్షం/మోటకొండూరు** : బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మోటకొండూరు మండలం నుండి వివిద గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు బిఆర్ఎస్ జెండాలను ఎగురవేసి బారీగా కదిలివేళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరుః** భారత రాష్ట్ర సమితి పార్టీ 25వ రజతోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వరంగల్‌లో జరుగనున్న భారీ బహిరంగ సభకు చండూరు మున్సిపాలిటీ ,మండలం నుండి భారీగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. చండూరు మున్సిపాలిటీలో ఆ పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ జెండాను ఆవిష్కరించుకొని వరంగల్ సభకు తరలివెళ్లారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** బిఆర్ఎస్ ఆదివారం హన్మకొండలోని ఎల్కతుర్తిలో నిర్వహించిన రజతోత్సవ సభకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి గులాబి శ్రేణులు తరలివెళ్ళారు. మండల కేంద్రంతో పాటు, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రు నాయక్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. సభకు తర



లివెళ్ళిన వారిలో రైబసా మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, యువజన అధ్యక్షుడు రమావత్ తులసిరాంనాయక్, పెద్దిశెట్టి సత్యం, దాచేపల్లి నరేందర్, తోటపల్లి నాని, రమావత్ దీప్‌లాల్‌నాయక్, రూప్లనాయక్, పాండునాయక్, బోడ యాదగిరి, శ్రీను, చింతకుంట్ల గ్రామశాఖ అధ్యక్షుడు కావటి వెంకటేష్, హరికృష్ణ, బీమ్లానాయక్, పాండు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





**ప్రజాపక్షం/డిండి;** బిఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభకు డిండి మండలంలోని వావిలికోల్ వడ్డెర గూడెం గ్రామ వాసులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల నాయకులు ఓర్సు ముత్యాలు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయాన్నే గ్రామంలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించుకొని కేసీఆర్‌సభకు తరలివెళ్లారు. డిండి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభకు మండలంలోని 38 గ్రామ పంచాయతీల నుండి ఉప్పెనలా ప్రతి గ్రామం, తండా నుండి గులాబీ శ్రేణులు తమ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగరవేసి ఎల్కతుర్తి సభకు బయలుదేరారు. డిండి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ జెండా ఊపి బస్‌ను ప్రారంభించారు.



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి రజతోత్సవ ఉత్సవాలను కార్యకర్తలు వారి చిందులతో సంతోషంగా, ఘనంగా నిర్వహించారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ జెండానే శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా బిఆర్ఎస్ జెండాను రవీంద్రకుమార్ ఎగరవేశారు. ఓరుగల్లు గడ్డ గులాబీ రంగు పులుముకుంటోందని, ఉద్యమ స్ఫూర్తితో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సర్వం సిద్దమైందని రాబోయే రోజుల్లో భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీదేనని





అన్నారు. జెండా ఊపి ఎల్కతుర్తి సభకు బస్సులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి సుభాష్ గౌడ్, కొండబీమనపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, కారణ జన్ముడు కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ అంజిగౌడ్ అన్నారు. ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో పార్టీ కార్యకర్తలతో కలిసి తన వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ సభకు తరలివెళ్లారు.



**ప్రజాపక్షం/గుండాల;** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ఆదివారం గుండాల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున వరంగల్ ఎల్కతుర్తి సభకు తరలివెళ్లారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి. ఖలీల్ బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం వరంగల్ సభకు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎల్ నాగార్జున, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహరావు, నాయకులు బచ్చలకూరి నాగశేఖర్, తోట భిక్షం, అభిమల్ల నాగారాజు, రాజేష్, మాతంగి శ్రీను, సోమయ్య, సుధాకర్, రవికుమార్, కరుణాకర్ ఉన్నారు.

**ప్రజాపక్షం/ హాలియా:** వరంగల్ లోని ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజితోత్సవ సభకు నాగార్జునసాగర్ నియోజకవర్గ నుండి కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ లు హాలియాలో పార్టీ జెండా ఎగరవేసి అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులు అర్పించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి కార్యకర్తలు ర్యాలీగా వచ్చి హాలియా మండల కేంద్రం నుంచి వాహన శ్రేణులతో భారీ ర్యాలీగా బహిరంగ సభకు తరలి వెళ్లారు.





# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం వెలిశాల ప్రభుత్వ పాఠశాలలో 2009– 2010 సంవత్సర పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సమ్మేళనంలో చదువు నేర్పిన ఉపాధ్యాయులను తోటి విద్యార్థులను కలిసి వారి కష్టసుఖాలను పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పదో తరగతి పూర్తయి 15 సంవత్సరాలు గడిచిన విద్యార్థులు ఉపాధ్యాయులు అలనాటి జ్ఞాపకాలను నెమలి వేసుకోవడం జరిగిందన్నారు. గత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతూ పాడుతూ ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,



జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు, ఉద్యోగాలు, బిజీబిజీగా జీవితంలో అందరూ ఒకే చోట కలవడంతో పండుగ వాతావరణం నెలకొంది. నాడు చదువు చెప్పిన గురువులకు శాలువాలతో సన్మానం చేసి మెమొంటో అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు అశోక్ కుమార్, సాంబలింగయ్య చారి, రేణుక, సుమలత, కుమార్, సంపత్ రావు, పూర్వ విద్యార్థులు నభి, అనిల్, నరేష్, కుమార్, రమేష్, స్రవంతి, అరుణ, శ్రావణి, సుప్రజ, రుక్సానా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పంచాయతీ కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని వాగ్యానాయక్ తండ గ్రామపంచాయతీలో పని చేస్తున్న లావుడియా స్వామి అనారోగ్యంతో మృతి చెందాడు. స్వామి మృతి పట్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి బీరేందర్, పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో మల్టీపర్పస్ వర్కర్ విధానము వలన అనేక పని ఒత్తిడి పెరిగి అన్ని పనులతో పాటు పారిశుద్ధ్య పనులలో నిమగ్నమైన పంచాయతీ కార్మికులు అనేకమంది అనారోగ్యం చనిపోతున్నారని అందులో భాగంగానే ఈరోజు స్వామి చనిపోయాడని ప్రభుత్వం తక్షణమే లావుడియా స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో దాదాపు ఇప్పటివరకు 200 మంది కార్మికులు మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల చనిపోయారని ఆయన గుర్తు చేశారు. అనేక ధర్నాలు, పోరాటాలు, నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదని ప్రతినిత్యం గ్రామలలో అనేక సేవలు చేస్తు గ్రామాలను సస్యశ్యామలంగా ఉంచుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేక కనీస వేతనాలు నోచుకోక అనారోగ్యం పాలై ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కనీస వేతన అమలు చేయాలని, పది లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అమలు చేయాలని కోరుతూ రాష్ట్రంలో వివిధ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షులు ఈదునూరు సాయిలు, గజ్జల శివరాజు, మెరుగు మదార్,బ్రిరురమేష్ ,చెరుకు ప్రభాకర్, ఇటిక్యాల సాంబరాజు, ఈదునూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈబైక్ షోరూమ్ ప్రారంభం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఏకో పార్క్ ఎదురుగా పరమేశ్వరి మోటార్స్ ప్రశాంత్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఈ బైక్ షో రూమ్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఈ బైక్ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణంలో ఇలాంటి షోరూములు ఎన్నో రావాలని, షోరూం యజమాని ప్రశాంత్ రెడ్డిని ఎమ్మెల్యే గండ్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, చల్లూరు మధు, బుర్ర కొమురయ్య,, అప్పం కిషన్, శిరుప అనిల్, ముంజాల రవీందర్, తోట రంజిత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అబిషేక్ సంకల్పం వెల కట్టలేనిది

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** సమాజంలో సేవ చేయడం కన్నా గొప్ప అనుభూతి ఏది లేదని,సేవ చేయడం ద్వారా మన మనస్సుకు ఆనందం,సంతృప్తి కలుగుతుందనీ,తెలంగాణ రాష్ట్ర నేత్ర,అవయవ,శరీర దాతల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ్రెడ్డి మల్లా రెడ్డి అన్నారు. అయిదు రోజుల క్రితం హన్మకొండ లో రోడ్ ప్రమాదం లో హసన్పర్తి మండలము కోమటి పల్లి గ్రామానికి చెందిన నమిండ్ల అబిషేక్ మరణించగా వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి వారి కుమారుని నుండి నేత్రలను అదే రోజు హైదరాబాద్ ఎల్ వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి కళ్ళని దానం చేశారు. వారి సంస్మరణ సభ వారి గృహం లో జరగగా నేత్ర శరీర అవయవ దాతల సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం అంద చేశారు పెండ్లి ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ అధ్య క్షులు కోన్ రెడ్డి మల్లా రెడ్డి లు మాట్లా



డుతూ సమాజ హితం కోసం,తమ తల్లి దండ్రులు కుటుంబ సభ్యులను ఒప్పించి,ఇద్దరి అంధుల చూపు కోసం అభిషేక్ నేత్రాలను దానం చేయించడం జరిగింది అని వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ప్రతి ఒక్కరూ సామాజిక స్ఫూర్తి తో తమ కండ్లను,అవయవాలను,శరీరాన్ని భావి తరాల వైద్యులను తయారు చేసేందుకు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి హన్మకొండ జిల్లా అధ్య క్షులు పరికి పండ్ల వేణు, ఉపేందర్, మునిగాల పద్మ, అభిషేక్ తల్లి దండ్రులు జోసెఫ్ అపర్ణ, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో మహిళ మృతి




**ప్రజాపక్షం/కొండ–పాక:** ఆర్థిక ఇబ్బందులతో మన స్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయిన సంఘటన కొనయిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన దున్నపోతుల కలవ్వ తన భర్తతో విడాకులు తీసుకొని, ఒంటరిగా నివాసం ఉంటుంది.మృతురాలికి ఒక కూతురు శిరీష ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది తన ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందినదని కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/తొర్రూరు:**మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పెంట సుధాకర్ తండ్రి పెంట బిక్షం యాదవ్ ఇటీవల మృతి చెందారు. మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన బూరుగుల సైదులు రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు బాధిత కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోశ్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి రవీంద్రాచారి, మంగళపల్లి రాంచంద్రయ్య, జినుగ సురేందర్‌రెడ్డి, ధరావత్ సోమన్న, తూనం శ్రావణ్‌కుమార్, గంజి ప్రసాద్‌రెడ్డి, గంజి దేవేందర్‌రెడ్డి, బాలకృష్ణ, వల్లపు మల్లయ్య, తండా రవి, కిషన్ యాదవ్, వెంకన్న, నాగిరెడ్డి, ప్రవీణ్, వీరన్న, కాసర్ల రంగయ్య, సాగర్, మురళి, రాములు, చంటి, సుధాకర్, వెంకటేశ్వర్లు, శోభ, యాకయ్య, మురళి, ఉర్మిళ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన ఆర్యవైశ్యులు




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** పహల్గాం ఉగ్రమూకల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం ఆర్యవైశ్యులు జఫర్‌గడ్‌లో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నుండి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ గాంధీ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా మృతిచెందిన వారి ఆత్మశాంతి కోసం గాంధీ విగ్రహం వద్ద రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అంచూరి యుగంధర్, ప్రతినిధులు దాంశెట్టి సోమన్న, అశోక్, గందె సోమన్న, బోనగిరి శ్రవణ్‌కుమార్, రాజ్‌కుమార్, సుధీర్, హరిశంకర్, రాజన్న, సంతోష్, శ్రీధర్, రాజు, రమేష్, ప్రశాంత్, శ్రీనివాస్, సంతోష్, సురేష్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:**ఆకలితో ఉన్నవారికి కడుపు నింపినట్లయితే సమాజం బాగుంటుందని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అంచూరి యుగంధర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 200మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సోమేశ్వర్, అశోక్, శ్రవణ్ కుమార్, రమేష్, నాగరాజు, సీతారాములు, చల్మయ్య, హరి, శంకర్, మురళి, సుధీర్, చిన్న భద్రయ్య, రమేష్, ప్రశాంత్, సతీష్, కృష్ణ పాల్గొన్నారు.

## రెయిలింగ్‌కు ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** బైక్ అదుపుతప్పి కోమల్ల టోల్ ప్లాజా వద్ద రెయిలింగ్‌ను ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై ఎస్ఐ నరేష్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినపల్లి గామానికి చెందిన గంజులూరి ఉదయ్ అనే విద్యార్థి వరంగల్ నుండి టీఎస్ 08 హెచ్ఎన్ 8394 నెంబర్ గల తన బైక్‌పై హైదరాబాద్‌కు బయల్దేరిన క్రమంలో కోమల్ల టోల్ ప్లాజా వద్దకు రాగానే బైక్‌ను స్పీడ్‌గా నడుపుతూ మరో బైక్‌ను ఓవర్‌టెక్ చేస్తుండగా అతని బైక్ అదుపుతప్పి నేషనల్ హైవే పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొట్టింది. దీంతో అతని తలకు తీవ్రగాయాలు కావడంతో ఉదయ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలు సేకరించారు. మృతుని బంధువులకు సమాచారం అందించిన పోలీసులు మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ యాదవ్ తెలిపారు.

## వ్యవసాయ సహకార సంఘం ర్యాలీ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**అంతర్జాతీయసహకార సంవత్సరాన్ని పురస్కరించుకుని 28వ తేదీన సహకార సంఘం ర్యాలీ నిర్వమిస్తున్నట్లు సహకార సంఘం సీఈఓ కుమ్మరి రాజబాబు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమౌతుందని తెలిపారు.రైతులు ప్రజలు అధిక సంఖలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ లోని సెయింట్ జోసెఫ్ బాలికల ఉన్నత పాఠశాల (తోటబడి)లో 199899 మా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 25 వసంతాలు పూర్తి చేసుకున్నందున ఆదివారం ఆత్మీయ సమ్మేళనం, రజితోత్సవం నిర్వహించుకు న్నారు ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలలో ఉన్న వారంతా హాజరై,ఒకరినొకరు ఆప్యాయంగా పలక రించుకున్నారు, ఈ సందర్భంగా వారు ఉపాధ్యా యులను సత్కరించుకున్నారు, ఈ కార్యక్రమంలో టి శ్వేత,ఎం సుజాత,ఎ శ్రీజ, డా. కె. సంధ్య, బి హైమావతి మొదలగు వారు పాల్గొని విజయ వంతం చేశారని వారు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఝాన్సిరెడ్డి పరామర్శ

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన చిన్న ఎల్లయ్య ప్రమాదవశాత్తు మృతిచెందిడంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదే హంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిర గాని కుమారస్వామి, నాయకులు బైరు భార్గవ్, యాకాంతరావు, భాస్కర్, గ్రామ కమిటి అధ్య క్షుడు దండయ్య, నర్సయ్య, తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ ఎస్‌కె హమీద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామం హనుమాన్‌పేట్‌లో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగిందన్నారు. రాజపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన మృతుడు బోడపల్లి వెంకటయ్య (47) చేర్యాల వైపు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా హనుమాన్‌పేట క్రాస్ సమీపంలోకి చేరుకునేసరికి అతని బైక్ జారి గుంతలో పడి తీవ్రగాయాల పాలయ్యాడన్నారు. అతన్ని వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తర లించగా చికిత్స పొందుతూ శనివారం సాయ ంత్రం మృతిచెందాడన్నారు. కేసు నమోదుచేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామంలో పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయ కులు, సామాజిక వేత్త జంగిటి విద్యానాథ్ దృష్టికి తీసుకెళ్లగానే స్పందించిన ఆయన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.5వేలను అంద జేశారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, తదిత రులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా రాజ్యాంగ రక్షణ సదస్సు



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతి-నిధి: కులమతాలకు అతీతంగా మహ బూబాబాద్ జిలా కేంద్రంలో ఈనెల 29న విఆర్ఎన్ గార్డెన్‌లో రాజ్యాంగ రక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గుండ్లకుంట కాల నీలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమకారులు, జాతీయ మాలమహానాడు అధ్య ర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో ముఖ్య అతిథిగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజర వుతారని, ఆయనకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దేశంలో రాజ్యాంగం ప్రమా దంలో ఉందని, మనువాదాన్ని తీసుకువర్చి రాజ్యాం గాన్ని రద్దు చేయాలని చూస్తున్నారని అన్నారు.రాజ్యాంగం ఉంటేనే మన హక్కులు ఉంటా యని అటువంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగంపైన జరిగే దాడిని అరికట్టేందుకు అందరూ ఏకం కావడానికే కులమతా లకు అతీతంగా ఈ రాజ్యాంగ పరిరక్షణ సదస్సును ఏర్పాటుచేసినట్లు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, మాలమహానాడు రాష్ట్ర నాయకులు తవ్వ జయపాల్, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## ప్రతి నెలా అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయం

### ప్రముఖ వైద్యులు డాక్టర్ ధర్మపురి అగస్త్య



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : పేద ప్రజల ఆకలి తీర్చాలనే సదుద్దేశ్యంతో ప్రతి నెల అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయమని ప్రముఖ శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ ధర్మపురి అగస్త్య అన్నారు. శ్రీ భద్రకాళి వీరభద్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని కూడలిలో నిర్వహించగా డాక్టర్ అగస్త్య ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నెల అమావాస్య రోజు అందించే అన్న ప్రసాద వితరణ పేద ప్రజల ఆకలి తీర్చడానికి ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని అభి ప్రాయ పడ్డారు. 20 మందితో ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సభ్యులను పెంచుకుంటూ ముందుకు సాగడం సంతోషదాయకమని,ఈ సేవా సమి తిలో సభ్యునిగా అవకాశం కల్పించినందుకు నిర్వాహకు లకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. సేవా సమితి ముఖ్య నిర్వాహకులు పిన్నా శివకుమార్ మాట్లా డుతూ సభ్యుల సంఖ్య పెరిగిన దృష్ట్యా అన్న ప్రసాద వితరణ ఎక్కువమందికి అందించే అవకాశం కలిగిం దని,సహకరిస్తున్న సభ్యులకు ధన్యవాదాలన్నారు. కార్య క్రమంలో సేవ సమితి నిర్వాహక సభ్యులు, కరీంనగర్ జిల్లా పౌర సంబంధాల అధికారి జి లక్ష్మణ్ కుమార్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వరంగల్ జిల్లా అధికారి ఎస్ శ్రీధర్,ప్రభుత్వ ఉపాధ్యాయులు కె నర్సింహారెడ్డి,ఉల్లెం గుల మహేష్,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,చొల్లేటి శ్రీధర్, దిలీప్,ధనుంజయ్,ప్రభాకర్ పాములపర్తి కేశవ్ కుమార్, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల దీక్షా దినం"మేడే "




ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం అని, కార్మిక వర్గ విజ యానికి చిహ్నం అని, కార్మిక వర్గ ప్రతిఘటన వల్లేనే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందని సిఐ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎస్ రావు అన్నారు ఆది వారం కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ సెమినార్ హాలులో మెట్టు రవి అధ్యక్షతన సిఐటియు రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతులలో లేబర్ కోడ్స్ కార్మికుల పై ప్రభావం అనే అంశంపై వి ఎస్ రావు మాట్లాడుతూ కార్మిక కోడ్ ల వలన దేశంలోని కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధంగా ఈ కోడ్ లలో ఉందని దీనికి వ్యతిరేకంగా మేడే పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు ఉద్యోగులు కార్మికులు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మే ఒకటి నుండి వారం రోజులపాటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిస్తూ కార్మికులను ఐక్యం చేస్తూ మేడే ను జరపాలని ఆయన పిలుపుని చ్చారు.నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ప్రజల ఆస్తులను ప్రైవేటుపరం చేయరాదని భారత రాజ్యాం గాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలన్న లక్ష్యంతో 139 వ మే డే ను కార్మిక వర్గం జరుపుకోవాలని ఆయన కోరారు.సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలకు ప్రతిఘటన పోరా టాలు క్రమంగా ఊపందుకుంటున్నాయని అన్నారు. ఉద్యోగ కార్మికులకు వారానికి ఐదు రోజులు 35 గంటలు పని ఉండాలని ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య (డబ్ల్యూ ఫ్ టీ యు) పిలుపు పై కార్మిక వర్గం పోరాడుతుందని , కాబట్టి ఎనిమిది గంటల పనిని ఏడు గంటలకు తగ్గించి ఆరు రోజుల పనిని ఐదు రోజులకు తగ్గించాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు.ఈ శిక్షణా తరగతులలో సిఐటియు జిల్లా నాయకులు బి. సంపత్ లతోపాటు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన కోడూరు శివకుమార్ గౌడ్

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామంలో పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆది వారం అదే గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కోడూరు శివ కుమార్ గౌడ్ పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియ లకు గాను రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్ర మంలో మల్ల సిద్దిరాములు, యాట రామచంద్రయ్య, కురాం కన కయ్య, తేలు శ్రీనివాస్, ఇటికాల అభినయ్, పసుల రమేష్, పసుల కనకయ్య, పరుశరాములు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/మనోహరాబాద్:మనోహరాబాద్ మండలం కేంద్రం లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహిం చారు.మనోహరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 20062007 సంవత్సరముకు చెందిన పూర్వ విద్యా ర్థులు దండుపల్లిలోని శుభం గార్డెన్ లో 18 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు అందరు ఈ సమ్మే ళనం లో పాల్గొని, గతంలో చదువుకున్న విద్యార్థి వ్యవస్థ,వారి గత అనుభవాలను ఒకరికి ఒకరు చెప్పుకోవడం జరిగింది. అలాగే స్నేహ మంటే ఆడుకోవడం కాదు.ఆదుకోవడం, వాడుకోవడం కాదు, వదులుకోక పోవడం అంటు ఒకరికి ఒకరు తన అనుభవాలను చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మృతి చెందినస్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకు న్నారు. జగదేవ్‌పూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కుద్దుస్ అనే యువకుడు ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు, పూర్వ విద్యర్థులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కుద్దుస్ కూతురు పేరున రూ. 50 వేలు బ్యాంకులో డిపాజిట్ చేశారు. డిపా జిట్ చేసిన బ్యాంకు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూమయ్య,ఆంజనేయులు, పర్శరాం, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, జలంధర్‌రెడ్డి, కరుణాకర్, నాగ రాజు,పప్పు,మల్లేశం,ప్రవీణ్,కరుణాకర్‌రెడ్డి,ఐలయ్య పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులతో వినోదంతో పాటు విజ్ఞానం పెరుగుతుంది

### ఎంఇఒ బచ్చలి సత్తయ్య

ప్రజాపక్షం/కొండపాక;సమ్మర్ క్యాంపులతో వినోదంతో పాటు విజ్ఞానం పెరుగుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠ శాలలో జరుగుతున్న సమ్మర్ క్యాంపును ఆదివారం పరిశీలించి, విద్యార్థులు నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ క్యాంపుల వల్ల వినోదంతో పాటు విజ్ఞానం అందుతుందని సృజనాత్మకత పెంపొందుతుందని పేర్కొన్నాడు.ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు స్వేచ్ఛగా తమ భావాలను తమ ఇష్టాలను పంచుకునే అవ కాశం ఉంటుందన్నారు.ఆటలతోపాటు వివిధ అంశాలను సమ్మర్ క్యాంపులో అందిస్తున్న ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రవి, ఉపా ధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి, విద్యార్థులు ఉన్నారు.

## ఏకలవ్య ఎరుకల మండల కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండలం రమణక్క పేట గ్రామ పరిధిలో ఆదివారం రోజున ఏకలవ్య ఎరుకల ఐక్యవేదిక సంఘం ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు పాల కుర్తి సమ్మయ్య అధ్యక్షతన మంగపేట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా సముద్రపు జగదీష్ ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ ఎన్నిక అనంతరం సభ అధ్యక్షుడు పాలకుర్తి సమయ్య మాట్లాడుతూ, స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్న ఎరుకల కులస్తులు స్థితిగతులు ఏ మాత్రం మారలేదు. ఏ పాలకుడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు మైనార్టీలో ఉన్న మనకు ఇన్ని సంఘాలు ఎందుకు అనే సదుద్దేశంతో అన్ని సంఘాలను ఏకం చేసి దగాపడ్డ ఎరుకల జాతి ప్రగతి పదంపై నడిపించేందుకు అందరం ఏకం కావాలి అని ఏక లవ్య ఎరుకల ఐక్యవేదికను మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘం అన్ని జిల్లాలలో విస్తరింప చేసి సంఘాలకు అతీతంగా ఉమ్మడిగా కార్యాచరణలు తీసుకొని ముందుకు పోవడం ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏక లవ్య ఎరుకల ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నికైన సముద్రపు జగదీష్ మాట్లాడుతూ, నాపై నమ్మ కంతో నాకు ఇంత గొప్ప బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు పాలకుర్తి సమ్మయ్యకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను నా ఎరుకల జాతి ప్రగతి కోసం ఐక్యత కోసం ప్రతిక్షణం కృషి చేస్తానని అని అన్నారు. ఈ కార్యక్రమం తదుపరి మండల మహిళా సంఘాన్ని కూడా పాలకుర్తి సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసి వారికి సంఘం యొక్క విధివిధానాలను తెలియజే యడం జరిగింది. ఐక్యంగా పోరాడాలి ఐక్యంగా నిలవాలి ఐక్యంగా జీవించాలి ఐక్యంగా అభివృద్ధి సాధించాలి అని వారు అన్నారు. మండల అధ్యక్షురాలుగా అంగిడి నాగ లక్ష్మి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా కోటి లలిత ఎన్ని కయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ సాయిలు అంగిడి వెంకన్న, అంగిడి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.